క్లుప్తంగా

సీఐటీయూ ఆవిర్భావ వేడుకలు


ముస్తాబాద్‌లో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ముస్తాబాద్: మండలంలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ముస్తాబాద్‌లో సీఐటీయూ జెండాను కార్మిక సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ ఎప్పుడు వెన్నంటి ఉంటుందని పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు లోకిని శ్రీనివాస్ అన్నారు. బాబు, రమేశ్, పోచరాములు, లక్ష్మణ్, సుధాకర్, బిక్షపతి, బాలెల్లం, మల్లవ్వ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

వేములవాడఅర్బన్: వేములవాడ నంది కమాన్ చౌరస్తా వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. కేంద్ర ప్రభుత్వం 14 రకాల వాణిజ్య పంటలకు మద్దతు ధర పెంచినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ క్షీరాభిషేకం చేశామన్నారు. నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు, ఏరెడ్డి రాజిరెడ్డి, గొనె భాస్కర్, చంద్రగిరి ప్రశాంత్, నర్సింగోజు శంకర్, ఎరుగోక్కుల రమేశ్, కొమ్మన్నబోయిన సంతోష్‌యాదవ్, చల్ల నర్సయ్య, జింక శ్రీనివాస్, బిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చొక్కాల మధు, నాంపల్లి అరవింద్, రాజు, నాగుల సురేశ్, తిరుపతి తదితరులున్నారు.

నగదు పురస్కారాలు అందజేత

కోనరావుపేట: పదోతరగతిలో ప్రతిభ కనబర్చిన మండలంలోని పలు గ్రామాలకు చెందిన గౌడ విద్యార్థులకు మండల సంఘం ఆధ్వర్యంలో నగదు పురస్కారాలు అందజేశారు. నిజామాబాద్ ఎల్లమ్మ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు రూ.2వేల చొప్పున అందించారు. ఏఎంసీ డైరెక్టర్ వెంకన్న, నాయకులు తీగల రవీందర్‌గౌడ్, అబ్బసాని శంకర్‌గౌడ్, ముష్కం శ్రీనివాస్, తీగల జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

స్తంభం పడిపోయినా పట్టించుకోరా..

ఇల్లంతకుంట: విద్యుత్ స్తంభం పడిపోయి పక్షం రోజులు గడిచినా విద్యుత్‌ను సెస్ అధికారులు పునరుద్ధరించడం లేదని, రెండు రోజుల్లో రైతు వ్యవసాయ బావికి విద్యుత్ పునరుద్ధరించుకుంటే రైతు పశువులను ఇల్లంతకుంట సెస్ సేవా కార్యాలయంలో తోలుతారని యువజన సంఘాల మండల అధ్యక్షుడు ఛిద్రం తిరుపతిరెడ్డి శుక్రవారం అన్నారు. పక్షం రోజుల క్రితం దాచారం గ్రామంలోని పొన్నం చంద్రయ్య వ్యవసాయ బావి వద్ద ఈదురు గాలులకు స్తంభం పడిపోయి పక్షం రోజులు గడుస్తున్నా తిరిగి విద్యుత్ పునరుద్ధరించడంలో సెస్ అధికారులు జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇల్లంతకుంట సెస్ ఏఈ నగేశ్‌కుమార్‌ను వివరణ కోరగా.. విద్యుత్ స్తంభం ఏర్పాటు చేశామన్నారు. తీగలు లాగడానికి అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను కొట్టేయమని రైతుకు చెప్పామని తెలిపారు. ఆ పని పూర్తయిన వెంటనే కనెక్షన్ ఇస్తామని పేర్కొన్నారు.

రేపు ప్రతిభా పురస్కారాల ప్రదానం

సిరిసిల్లకల్చరల్: గౌడ అఫిషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్(గోపా) ఆధ్వర్యంలో ఆదివారం ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు గోపా అధ్యక్షుడు కంచర్ల అమరేందర్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ మహాలక్ష్మి ఆలయం సమీపంలోని గౌడ సత్రంలో ఉదయం 10 గంటలకు అర్హులైన విద్యార్థులు, గౌడ సామాజికవర్గం ప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

నేటి నుంచి ప్రతిష్ఠ ఉత్సవాలు

బోయినపల్లి: తడగొండ గ్రామస్తులు ఐక్యంగా ఉండి రూ.లక్షల్లో విరాళాలు పోగు చేసి పోచమ్మ ఆలయం నిర్మించుకున్నారు. ఈనెల 31 నుంచి జూన్ 2 వరకు మూడు రోజులపాటు పోచమ్మ తల్లి ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఒక్క సీసీ కెమెరా..
100 మంది పోలీసులతో సమానం

ఎల్లారెడ్డిపేట: ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, ప్రతి గ్రామంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై లక్ష్మణ్ అన్నారు. సింగారంలో శుక్రవారం కమ్యూనిటీ పోలీస్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో సమావేశమయ్యారు.

ఎస్సైని కలిసిన నాయకులు

బోయినపల్లి: బోయినపల్లి నూతన ఎస్సైగా నియమితులైన రాజ్‌కుమార్‌ను మండల ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్, సీడ్స్ యూనియన్ వారు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించారు. సంఘ అధ్యక్షుడు అల్లూరి రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కల్లెపెల్లి చెంద్రయ్య, నాయకులు మిట్టపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బోయిని రాజు, అరవింద్, సుధాకర్, రంగు నరేశ్ తదితరులున్నారు.

ఆర్టీసీ బస్టాండులో విద్యుత్ కట్

ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండులో రెండు రోజులుగా విద్యుత్ లేకపోవడంతో ప్రయాణికులు ఇక్కట్లకు గురవుతున్నారు. బస్టాండులోని లైట్లు వెలగడం లేదు. ఫ్యాన్లు తిరగడం లేదు. సాయంత్రం కాగానే బస్టాండులో ప్రయాణికులు అంధకారంలో ఉంటున్నారు. ఎండాకాలం కావడంతో ఫ్యాన్లు తిరగక ఉక్కపోత భరించలేకుండా ఉన్నామని బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు తమ ఆవేదన వెలిబుచ్చారు. బస్టాండులో ఉన్న టీస్టాల్ కిరాణ షాపులో విద్యుత్ లేకపోవడంతో వివిధ పదార్థాలు ఫ్రిజ్లో పెట్టుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని షాప్ యజమాని అంటున్నాడు. సమస్యపై సెస్ అధికారులను సంప్రదించగా.. బకాయిలు వసూలు చేయడంలో భాగంగా బస్టాండ్ విద్యుత్ మీటరు కట్ చేశామని తెలిపారు. బస్టాండ్ విద్యుత్ మీటర్‌పై రూ.30వేల వరకు బకాయిలు రావాల్సి ఉందని పేర్కొన్నారు.


విద్యుత్ లేక తిరగని ఫ్యాన్

ఇబ్బందిగా ఉంది



రెండు రోజుల నుంచి విద్యుత్ లేకపోవడంతో ఇబ్బందిగా ఉంది. ఫ్రిజ్ నడవడం లేదు. పాలు ఫ్రిజ్లో పెట్టుకునే సౌకర్యం లేక పగిలిపోతున్నాయి. వెంటనే విద్యుత్ పునరుద్ధరించాలి. – పి.మల్లేశం, బస్టాండ్ టీస్టాల్ నిర్వాహకుడు

ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

ఎల్లారెడ్డిపేట: మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమకు మంజూరైన ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, అర్హులైన లబ్ధిదారులు ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రాజన్నపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. మాజీ సర్పంచ్ ముక్క శంకర్, గృహ నిర్మాణ శాఖ ఏఈఈ చైతన్య, పంచాయతీ కార్యదర్శి రాజు, నాయకులు రాజు, కల్లూరి బాపురెడ్డి, పాతూరి భూపాల్‌రెడ్డి, సురేందర్, కటికె రవి, నమిలికొండ బాబు, నాంపల్లి, శ్రీనివాస్, నర్సింలు, ఉమేశ్ పాల్గొన్నారు.

చందుర్తి: మూడపల్లి గ్రామంలో ఎంపీడీవో బండి ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం భూమిపూజ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులందరూ వారం రోజుల్లో పనులను ప్రారంభించాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు నాగం కుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బానాల రవీందర్‌రెడ్డి, రుద్రంగి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బొజ్జ మల్లేశం, మాజీ సర్పంచ్ సంటి యేసుదాసు తదితరులు పాల్గొన్నారు.


రాజన్నపేటలో ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేస్తున్న నాయకులు

గంభీరావుపేట: నిర్ణీత గడువు లోగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించాలని ఎంపీడీవో రాజేందర్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. హౌసింగ్ ఏఈ భవ్యతేజ తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: తడగొండ, బోయినపల్లి గ్రామాల్లో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఎంపీడీవో భీమ జయశీల, నాయకులు ఉయ్యాల శ్రీనివాస్, గుడి శ్రీనివాసరెడ్డి, గుడి రాజశేఖర్‌రెడ్డి, సింగరి కేశవరెడ్డి, ద్యావ మహిపాల్‌రెడ్డి, గుంటి జలేందర్, పంచాయతీ కార్యదర్శి అనిల్ తదితరులున్నారు.

కోనరావుపేట: సుద్దాల, కొలనూర్, వెంకట్రావుపేట, బావుసాయిపేట గ్రామాల్లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, జెడ్పీ సీఈవో గీత ప్రారంభించారు. ఎంపీడీవో శంకర్‌రెడ్డి, ఎంపీవో ఆరిఫ్‌పాషా, కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, మాజీ సర్పంచ్ అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: మండల కేంద్రంలో 4 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అధికారులు, నాయకులు భూమిపూజ చేశారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ కమిటీ సభ్యులు, ఎంపీడీవో, కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంట సాగుపై అవగాహన

గంభీరావుపేట: మల్లారెడ్డిపేట రైతు వేదికలో శుక్రవారం రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బాబు జగ్జీవన్‌రాం వ్యవసాయ కళాశాల, ఉద్యానవన, వ్యవసాయాధికారులు హాజరై రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు. సరైన మోతాదులో యూరియా వాడకం, పచ్చిరొట్ట ఎరువుల వాడకం, వర్మి కంపోస్ట్, పశువుల ఎరువు, సాగునీటి యాజమాన్యం, కూరగాయల సాగు, పర్యావరణ పరిరక్షణ కోసం చెట్ల పెంపకం, పంట మార్పిడి విధానాల వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు అరుణ్‌బాబు, శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి సలావుద్దీన్, ఉద్యానవన అధికారి లోకేశ్, ఏఈవో ప్రవీణ్, ఆయిల్‌పామ్ క్లస్టర్ ఆఫీసర్ హరీశ్, కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఉపాధ్యాయులకు సన్మానం



కోనరావుపేట: నాగారం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పదోతరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం వెనక ఉపాధ్యాయుల కృషి ఎంతగానో ఉందన్నారు.

విత్తన విక్రయ కేంద్రాల తనిఖీ

ఇల్లంతకుంట: గాలిపల్లి, పాత్తూరు గ్రామాల్లోని విత్తన విక్రయ కేంద్రాలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ఎం.సురేశ్‌రెడ్డి తనఖీ చేశారు. విక్రయ కేంద్రాల్లో ఉన్న వివిధ రకాల విత్తన బస్తాలను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని, నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.


గాలిపల్లిలో పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

కార్మిక వేతనాలు చెల్లించాలి

సిరిసిల్లటౌన్: భగీరథ కార్మికులకు రావాల్సిన వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కదారి రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం సిరిసిల్లలోని కార్మిక భవనంలో భగీరథ కార్మికుల సమస్యలపై నిర్వహించిన ప్రెస్‌మీట్లో మాట్లాడారు. జిల్లాలో ఎవరెస్టు, మాక్స్ కంపెనీలు మిషన్ భగీరథ కార్మికులకు 5 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదన్నారు.

మార్కెట్లోనే అమ్మకాలు జరపాలి

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రం మానేరు తీరంలోని రైతు బజారులోనే మాంసం, చేపల విక్రయాలు జరపాలని వ్యాపారులను సిరిసిల్ల ఏఎంసీ చైర్మన్ వెల్ముల స్వరూపరెడ్డి కోరారు. శుక్రవారం రైతు బజార్‌లోని మాంసం, చేపల మార్కెట్ దుకాణాల ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. వ్యాపారులకు రైతు బజారులోనే అన్ని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. జిల్లా వ్యవసాయాధికారిణి అఫ్జల్‌బేగం, జిల్లా ఫిషరీస్ ఆఫీసర్ సౌజన్య, ఏఎంసీ డైరెక్టర్లు దుబాల వెంకటేశం, ఆడెపు జగన్, ఖాజా, చేపలు, మాంసం విక్రయదారులు పాల్గొన్నారు.


మాంసం బజార్‌ను అధికారులతో పరిశీలిస్తున్న స్వరూపరెడ్డి

రజతోత్సవం
విజయవంతం చేయండి

తంగళ్లపల్లి: టీయూడబ్ల్యూజే హెచ్143 రజతోత్సవాన్ని విజయవంతం చేయాలని జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షుడు వెంగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జర్నలిస్ట్ యూనియన్ సభ్యులతో కలిసి శుక్రవారం మండల కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించారు.

కాంగ్రెస్ పాలనలో వెట్టిచాకిరి

సిరిసిల్లటౌన్: కాంగ్రెస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో విద్యార్థులతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ ఆరోపించారు. శుక్రవారం సిరిసిల్లలోని తెలంగాణ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టాయిలెట్లు, గదులు మాత్రమే కాకుండా పాఠశాల హాస్టల్ ఆవరణలోని బయటి పనులు చేయిస్తున్నారన్నారు. జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, ఎస్‌కే అఫ్రోచ్, కాసర్ల శ్రీనివాస్, మాగంటి కిరణ్, ఎండీ అర్జున్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రవిగౌడ్

బీఆర్ఎస్, బీజేపీ తోడు దొంగలు

తంగళ్లపల్లి: బీఆర్ఎస్, బీజేపీ తోడు దొంగలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. చీకటి ఒప్పందాలతో కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజలు నష్టపోతున్నారన్నారు. ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగంగౌడ్, కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, సత్తు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, అరెపల్లి బాలు, సామల గణేశ్, కటకం రాజశేఖర్, కిషన్, అభినయ్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బోనస్ చెల్లించాలి

ముస్తాబాద్: సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌ను వెంటనే రైతులకు చెల్లించాలని బీజేపీ కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు వరి వెంకటేశ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వంలోని పెద్దల పిలుపుతో వేలాది మంది రైతులు సన్న రకం ధాన్యాన్ని పండించారన్నారు.

రక్తదానం

ఎల్లారెడ్డిపేట: దుమాలకు చెందిన కదిరే కనకవ్వకు ఓ నెగిటివ్ రక్తం అవసరముండగా.. విషయం తెలుసుకున్న దుమాల గ్రామానికి చెందిన మధు శుక్రవారం ఆస్పత్రికి వెళ్లి రక్తదానం చేశాడు. ఇప్పటివరకు 21సార్లు రక్తదానం చేశాడు.

మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

సిరిసిల్లటౌన్: రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పుట్టిన రోజు వేడుకలను సిరిసిల్లలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్‌లో కేక్ కోసి స్వీట్లు పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్ నాయకుడు రాపెల్లి కళ్యాణ్ ఆధ్వర్యంలో జిల్లాసుపత్రిలో రక్తదానం చేపట్టారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, టీపీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ వెల్ముల స్వరూపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: రాచర్లగొల్లపల్లిలో బస్టాండ్‌లో నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. తిమ్మాపూర్ సింగిల్‌విండో వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి శర్మ, నాయకులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.


సిరిసిల్లలో రక్తదానం చేస్తున్న కళ్యాణ్

ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేశారు. పసుల వెంకటి, అంతగిరి వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: రామన్నపేట గ్రామంలో భీంరాజు కనకరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. చింతం ముత్తయ్య, ముదిగంపల్లి రాములు, దుమ్ము శంకర్, దుమ్ము నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

రుద్రంగి: పరిసరాల పరిశుభ్రతతో రోగాల బారిన పడకుండా ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఇంటి ఆవరణలో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని ఎంఎల్‌హెచ్‌పీ అర్చన సూచించారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడేలో భాగంగా ఇంటింటికి వెళ్లి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. కార్యదర్శి రాందాస్, వైద్య సిబ్బంది ఉన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

ఎల్లారెడ్డిపేట: రాజన్నపేటను గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్టు దత్తత తీసుకొని ఆ గ్రామానికి కావాల్సిన అవసరాలు, అందరు ఆరోగ్యంగా ఉండేలా పోషకాలు, నిత్యావసరాలను నెలనెలా పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం గ్రామంలోని 30 కుటుంబాలకు నెల రోజులకు సరిపడా నిత్యావసరాలను పంపిణీ చేశారు. ట్రస్టు సీఈవో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. రాజన్నపేట గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో దత్తత తీసుకున్నామన్నారు.



గంభీరావుపేట: మండల కేంద్రంలోని వెంకటాద్రి చెరువులోకి మురుగు నీరు వచ్చి చేరుతోంది. గ్రామ శివారులోని చెరువులోకి సమీప కాలనీల నుంచి డ్రైనేజీ నీరు కాలువలా వస్తోంది. నామమాత్రంగా డ్రైనేజీ నిర్మించినా పూర్తిస్థాయి చర్యలు చేపట్టకపోవడంతో ఈ దుస్థితి నెలకొందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
లక్ష్మణ్, పంచాయతీ ఈవో, గంభీరావుపేట, సెల్ నం.: 9849597070

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626



కిటకిటలాడిన రాజన్న క్షేత్రం

వేములవాడ: ఎములాడ రాజన్నను శుక్రవారం 50 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. భక్తుల ద్వారా రూ.48లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

నేడు ఉచిత వైద్య పరీక్షలు

సిరిసిల్ల: శ్వాసకు సంబంధించి, ఊపిరితిత్తుల్లో సమస్యలను గుర్తించే ట్రిమోప్లో మిషన్ సిరిసిల్లలో అందుబాటులోకి వచ్చిందని ప్రముఖ పాల్మనాజిస్ట్ డాక్టర్ చందనరెడ్డి శుక్రవారం తెలిపారు. పొగాకు నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం సిరిసిల్లలో చందనరెడ్డి చెస్ట్ క్లినిక్‌లో ఉచితంగా ట్రిమోప్లో మిషన్‌తో పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

సంతాన శిబిరానికి స్పందన

సిరిసిల్లటౌన్: సిరిసిల్లలోని తారకరామ మల్టీ స్పెషాలిటీ, ఫెర్టి9(కరీంనగర్) ఆసుపత్రుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా సంతాన సాఫల్య వైద్యశిబిరాన్ని నిర్వహించారు. తారకరామ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో జరిగిన శిబిరంలో 200 మంది పైగా సంతానం లేని దంపతులు పాల్గొని వైద్య సేవలు వినియోగించుకున్నారు.


సిరిసిల్లటౌన్: హాజరైన మహిళలు

మెరుగైన వైద్యమందించాలి

వీర్నపల్లి: కంచర్ల గ్రామంలో డాక్టర్ సారియా అంజుమ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫీవర్ సర్వే నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ అరుణ్‌కుమార్ సందర్శించి గ్రామాల్లో ప్రజల జ్వరాలు పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగైన వైద్యమందించాలన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

కోనరావుపేట: సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి వేణుమాధవ్ అన్నారు. మర్తనపేటలో శుక్రవారం డ్రైడే, వైద్యశిబిరాన్ని నిర్వహించారు. సూపర్‌వైజర్ రషీద్, ఎంఎల్‌హెచ్‌పీ సుప్రజ, ఏఎన్ఎంలు తిరుమల, అశ్విని, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

2.82లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరణ

ఎల్లారెడ్డిపేట: రాచర్లబొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో యాసంగి సీజన్‌లో రైతుల నుంచి 2.82లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించినట్లు ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం తెలిపారు. మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో శుక్రవారం వడ్ల కొనుగోలు వివరాలను వెల్లడించారు. మార్కెట్ కమిటీ పరిధిలో 4,766 మంది రైతుల నుంచి సన్న రకం 32,977క్వింటాళ్లు, దొడ్డు రకం 2,49,831 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం

పౌర హక్కుల దినోత్సవం

వేములవాడరూరల్: మర్రిపల్లి గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఆర్ఐ బాలు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రతిజ్ఞ చేయించారు. పంచాయతీ కార్యదర్శి వినోద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

బక్రీద్ పండుగకు ఏర్పాట్లు చేయండి

వేములవాడ: వేములవాడ బైపాస్ రోడ్డులోని ఈద్గాలో వచ్చేనెల 7న జరుపుకునే బక్రీద్ పండుగకు ఏర్పాట్లు చేయాలని మసీద్ కమిటీల అధ్యక్షులు, ముస్లిం కమిటీ నాయకులు శుక్రవారం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. టౌన్ కమిటీ అధ్యక్షుడు ఎండీ అక్రమ్, మసీద్ కమిటీల అధ్యక్షులు ఎండీ సర్వర్‌పాష, శేఖ్ ఇమామ్, నవాబ్‌ఖాన్, రజాక్, బషీర్, నాయకులు ఎండీ షాహిద్‌పాష, ఫహాద్‌పాష, పర్వేజ్, అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
సిరిసిల్ల : శ్రీకాంత్ - 6281700456
వేములవాడ : నవీన్ - 7997958211
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
సిరిసిల్ల జిల్లా: 9951602934
Office mail : knrjagati@gmail.com